# గ్రానైట్ క్వారీలో అక్రమ బ్లాస్టింగ్





మెయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

| మంగళవారం | 01 ఏప్రిల్ , 2025 | పేజీలు :08 |
|---|---|---|

# వాడీ ప్రభుత్వ పాఠశాలను కాపాడండి..

ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో గ్రామపంచాయతీ వద్దు

గ్రామపంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ లేకుండానే ముగ్గు పోసినవిడిసి

ఇటీవల ఈ పాఠశాలకు 7 లక్షల నిధులు మంజూరు

గంట ముందు పంచాయతీ కార్యదర్శికి సమాచారం





**ప్రజాప్రక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం ముగ్గు పోసి పనులు చేపట్టిన సంఘటన వాడీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం వాడీ గ్రామంలో గ్రామపంచాయతీ భవనం కోసం నిధులు మంజూరయ్యాయి. ఐదేళ్లు అధికారంలో ఉన్న గ్రామసర్పంచ్, నాయకులు గ్రామపంచాయతీ భవనం కోసం చొరవ చూపక పోగా పదవిలోంచి దిగిపోయే ఒక్క రోజు ముందు ప్రాథమిక పాఠశాల ఆవరణలో ముగ్గు పోసేందుకు సిద్ధమయ్యారు. కాగా ఈ స్థలంలో అంగన్‌వాడీ కోసం నిర్మించిన పూర్తి కానీ భవనం ఉండటంతో రాత్రికి రాత్రి కూల్చేసి ఆ స్థలంలో గ్రామపంచాయతీ కోసం శంకుస్థాపన కోసం తయారయ్యారు. ఆ సమయంలో గ్రామ యువతరం యూత్ యువకులు, గ్రామస్తులు వ్యతిరేకించటంతో పనులు నిలిపివేశారు. ఈ విషయంపై ఐసీడీఎస్ అధికారులు సీరియస్‌గా వ్యవహరించగా పైరవీలు చేసుకుని తప్పించుకున్నారు. పాఠశాల స్థలంలో జీపీ నిర్మించవద్దని ఎంపీడీఓకు ఫిర్యాదు చేయగా అనంతరం ఎంపీడీఓ స్థల పరిశీలన చేయడం కోసం రాగా అబ్జెక్షన్ తెలుపటంతో ఇక్కడ కట్టడం సరికాదని నిర్ణయానికి వచ్చారు. గ్రామంలో వీడీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎక్కువ శాతం గ్రామస్తులు, యువకులు పాఠశాల స్థలంలో వద్దని చెప్పటంతో గొడవ సమసిపోయింది. కానీ వీడీసీ సభ్యులను ముందు పెట్టి కులసంఘాల్లో పాఠశాల ప్రాంగణంలో కట్టేందుకు సంతకాల సేకరణ చేపట్టారు. అక్కడ ఎక్కువ శాతం ప్రజలు సుముఖంగా లేకపోవటంతో సెలవ రోజు అని కూడా చూడకుండా కనీసం గ్రామపంచాయతీ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓలకు ఎలాంటి ఇన్ఫార్మేషన్ ఇవ్వకుండానే గ్రామపంచాయతీ నిర్మాణం కోసం సోమవారం వీడీసీలో పూర్తిస్థాయిలో లేకుండానే కొంతమందితో కలసి గ్రామస్తులు లేకుండానే ముగ్గు పోయడం వివాదానికి దారి తీసింది.గత ఎమ్మెల్యే కుమారుడు ధర్పల్లి జడ్పీటీసీ సభ్యులు బాజిరెడ్డి జగన్‌కు సైతం ఈ స్థలంలో కడుతామని ఒప్పించే ప్రయత్నం చేయగా అందుకు యువకులు వ్యతిరేకించినట్లు తెలుస్తుంది. ఇక్కడ నిర్మించేందుకు ప్రస్తుతమున్న ఎమ్మెల్యే సపోర్ట్ ఉన్నారని ఆయన పేరు తెర మీదకు తెస్తున్నారని యువకులు చెబుతున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యేను కలిసి మాట్లాడుతామని పాఠశాల ఆవరణలో కట్టడానికి ఒప్పుకోమని యువకులు చెబుతున్నారు. గ్రామంలో స్థలం లేకపోవటంతో గత ప్రభుత్వంలో క్రీడ ప్రాంగణం కోసం వాగు పక్కన ఏర్పాటు చేయటం జరిగిందని, అక్కడకు వెళ్లి ఆడుకోవడం కష్టంగా మారిందని, పాఠశాల అందుబాటులో ఉండటంతో క్రీడాకారులకు ఎంతో ఉపయోగపడుతుందని అంటున్నారు. పాఠశాలలో ఇదివరకే వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేశారని, పాఠశాల స్థలంలో గ్రామపంచాయతీ భవనం నిర్మించటంతో విద్యార్థులకు ఇబ్బంది జరుగుతుందని, ఈ స్థలంలో కాకుండా ఎక్కడైనా గ్రామపంచాయతీ భవనం కట్టడం కోసం మాకు అభ్యంతరం లేదని గ్రామయువకులు ప్రజలు కోరుతున్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాల మండల స్థాయిలో గుర్తింపు పొందిందని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత కల్పించటంతో పాఠశాలకు పూర్వ వైభవం రానుందని ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా 7 లక్షల నిధులు రావటం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. జిల్లా సంబంధిత అధికారులు రూరల్ ఎమ్మెల్యే దృష్టి సారించి పాఠశాల ప్రాంగణంలో గ్రామపంచాయతీ భవనాన్ని నిలిపివేసి వాడీ పాఠశాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా సెలవు దినం కావటంతో విధుల్లోకి రాలేనని, గంట ముందు ఫోన్ ద్వారా సమాచారం అందించారని తెలిపారు. ఈ విషయాన్ని స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళుతానని చెప్పడం విశేషం.



# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి అల్లోల..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఆధ్యాత్మికంగా ఉంటేనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని చిన్న అజార్ మార్కెట్ వర్డ్ గృహంలో ఏర్పాటు చేసిన రంజాన్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.పవిత్ర రంజాన్ మాసం మహోన్నతమైనదని పేర్కొన్నారు.ముస్లీం సోదరులు తమ నిత్య ప్రార్థనలలో మత సమైక్యతతో పాటు దేశ సమగ్ర అభివృద్ధికై భగవంతున్ని కోరుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ధర్మాజీ రాజేందర్ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ పాకాల రాంచేందర్,శ్రీకాంత్ యాదవ్,వినయ్,గజేందర్ అనుముల భాస్కర్,రవి,రాఘవేందర్ ముడుసు సత్యనారాయణ,నీగులపు సంజీవ్ తదితరులు ఉన్నారు.భక్తి శ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకుని ప్రేమ,శాంతి,సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను(ఈద్‌ఉల్‌ఫితర్) జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు శుభాకాంక్షలు తెలిపారు.రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులను ఆలింగనం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ పర్వదినం అన్నారు.అల్లా చల్లని దీవెనలు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ,తదితరులు పాల్గొన్నారు.



# బాలుడి కిడ్నాప్, హత్యానేరాన్ని ఛేదించిన పోలీసులు



భిక్షాటనలో భార్యాభర్తల జంట కంటే, చిన్న పిల్లాడిని పెట్టుకొని భిక్షమెట్టుకొని మరో జంటకు ఎక్కువ డబ్బును అర్థిస్తున్నారన్న కుల్లుతో 14 నెల బాలుడు కైలాసను నిజామాబాద్ ఉమెన్స్ కాలేజ్ వద్ద ప్రహరీ గోడ పక్కన బండరాతితో కొట్టి హత్యచేసిన ఉదంతం నిజామాబాద్‌లో కలకలం సృష్టించింది. కేసును 1వ టౌన్ పోలీసులు ఒకరోజులో ఛేదించారు.

వివరాలు మెయిన్‌లో...

# భక్తిశ్రద్ధల మధ్య రంజాన్ వేడుకలు





**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్‌లోని కొత్తపెల్లి మండలం రేకుర్తిలోని సాలెహ్‌నగర్ ఈద్గా వద్ద పట్టణంతో పాటు కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాలకు చెందిన ముస్లింలు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింలను పలువురు రాజకీయ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ నగరం అంటే హిందూ ముస్లిం క్రైస్తవుల కలయికతో ఉన్న నగరం అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముస్లింలను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కమలాకర్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఒక నెల రోజుల పాటు ఉపవాస దీక్షతో ఉండి పవిత్రమైన రంజాన్ పండుగ



నిర్వహించుకుంటున్నారని పేర్కొన్నారు. నగరంలో అన్ని మతస్తులు కోరుకునేది కేవలం అభివృద్ధి మాత్రమేనని, భావితరాలకు బంగారు భవిష్యత్తు ఇచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి జీవించాలని కోరారు. కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, స్థానిక డివిజన్ మాజీ కార్పోరేటర్ మాధవి కృష్ణ గౌడ్, మాజీ కార్పోరేట ర్లు ఏదుళ్ల రాజశేఖర్, దిండిగాల మహేష్, అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ కర్ర రాజశేఖర్, నగర బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు మీర్ షౌకత్ అలీ, బిఆర్ఎస్ నాయకులు జెల్లోజి శ్రీనివాస్, నవాజ్ హుస్సేన్ తదితరులున్నారు.

## రంజాన్ పర్వదినం సందర్భంగా మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని ఈద్గా మైదానం వద్ద రంజాన్ ప్రార్థనలకు వచ్చిన ముస్లిం సోదరులకు చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ వారు మజ్జిగ పంపిణీ చేశారు. తద్వారా మత సామరస్యతకు ప్రతీకగా నిలిచారు. రంజాన్ సంధర్బంగా ఈద్గాలో ప్రముఖులను కలిసి అలై బలై చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిట్ట కుమార్, మహమ్మద్ చాంద్ పాషా, ఎలిగేటి చంద్రశేఖర్, చిట్యాల శ్రీకాంత్, రామగిరి శివకృష్ణ, పిట్టల మహేష్, ముస్లిం సోదరులున్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/శంకరపట్నం:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం మండలంలోని కేశవపట్నం, మొలంగూర్, తాడికల్, అంబాల్‌పూర్, కరీంపేట్, ఎరడపల్లి, ఇప్పలపల్లె గ్రామాలతో పాటు పల్లి గ్రామాల్లో రంజాన్ పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన మందిరాల్లో మత గురువుల ఆద్వర్యంలో నిర్వహించిన ప్రార్థనలకు ముస్లిం సోదరులు హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుని ఆప్యాయతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, ముస్లిం, హిందూ సోదరులు పాల్గొన్నారు.

## ఆర్‌జి-3లో రికార్డు స్థాయిలో బొగ్గు రవాణా

### సిహెచ్‌పి ఉద్యోగులను అభినందించిన జిఎం

**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి రామగుండం3 ఏరియా సి.హెచ్.పి. ద్వారా 202425 సంవత్సరంలో ఒక్క రోజులోనే అత్యధికంగా రైలు మార్గంలో 30,839 టన్నుల బొగ్గును రవాణా చేసిన సిహెచ్‌పి అధికారులను, ఉద్యోగులను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉగాది రోజున ఈ రికార్డు సాధించడం సంతోషకరమన్నారు. 15 రైల్వే రేకుల ద్వారా ఎన్‌టిపిసి సంస్థకు 30,839 టన్నుల బొగ్గును రవాణా చేయడమే కాకుండా, రోడ్డు మార్గం ద్వారా 200 టన్నుల బొగ్గును రవాణా చేసి మొత్తం రామగుండం3 ఏరియా నుంచి 31,039 టన్నుల బొగ్గును రవాణా చేసేందుకు కృషి చేసిన అధికారులను ,ఉద్యోగులను, కార్మిక సంఘ నాయకులను ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడ ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని ఆయన కోరారు.

## ఫ్రెండ్లీ మ్యాచ్‌లు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

### అడ్రియాల ఎస్‌ఒటూ జిఎం బండి సత్యనారాయణ



**ప్రజాపక్షం/రామగిరి :** ఫ్రెండ్లీ మ్యాచ్‌లు విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అడ్రియాల ఏరియా ఎస్.ఓ.టూ. జీఎం బండి సత్యానారాయణ అన్నారు. సెంటినరీకాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో సోమవారం సెంటినరీ కాలనీ, ఎస్‌టిపిసి శ్రీచైతన్య స్కూల్ మధ్య అండర్16 క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు పోటీ తత్వం అలవర్చుకోవాలని ఆయన సూచించారు. గెలుపు, ఓటములు, సహజమని ఎప్పుడూ ఒకే తీరుగా ఆట ఆడాలని, ఓడితే ఆట మరింత మెరుగు పరుచుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం పోటీ తత్వం పెరిగిందని, దానికి అనుగుణంగా మనం కూడ ప్రతిరోజు క్రికెట్ ప్రాక్టీస్ చేస్తూ పోటీ పడాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉదయం పూట గ్రౌండ్‌కు వచ్చి వ్యాయామం చేయాలని అన్నారు. దీనివల్ల మన ఆరోగ్య పరిస్థితితోపాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు. సెంటినరీకాలనీ కెప్టెన్ పల్లె సాక్షిత్ రావు రెండు జట్ల ప్లేయర్స్‌కు పెన్నులు బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పీవీరావు, బుర్ర తిరుపతి, చిందం రమేష్, మాజీ వార్డు సభ్యుడు తన్నీరు ప్రదీప్, పాలేటి రవి, తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**ప్రజాపక్షం/శంకరపట్నం:** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని గ్రామాలలో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మండల కాంగ్రెస్ కోఆర్డినేటర్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్‌లు పిలుపునిచ్చారు. సోమవారం కేశవపట్నం శివారులో శ్రీవెంకటేశ్వర ఫంక్షన్‌హాలులో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య అధ్యక్షతన జై బాపు జై భీమ్ జై సంవిదాన్ యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాణ అంబేత్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాలరాస్తుందని, రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందనిఎఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీలు రాజ్యాంగాన్ని పరిరక్షణే ధ్యేయంగా ఈ పాదయాత్ర నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు మత్స్యగిరీంద్ర స్వామి ఆలయ చైర్మన్ మల్లారెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతరెడ్డి పద్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అజయ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ షారుక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పవన్ తదితరులున్నారు.

## సకలజనుల సౌభ్రాతృత్వంకే హోమం..

### ఓమౌజయ ఆశీర్వచనం తీసుకున్న ప్రభ్వుత్వవిప్ శ్రీనివాస్



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** సకలజనుల సౌభ్రాతృత్వంకే హోమం జరిగిందని ఓమౌజయ నిర్వహకులు అన్నారు.సోమవారం ఆశ్రమానికిహాజరయ్యారు.గురువుతో సమానంగా ప్రభ్వుత్వవిప్ ఆదిశ్రీనివాస్ ఆశీర్వాదం తీసుకున్నారు.చివరిరోజున వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనన్న వెంకటాపురం వచ్చారు.విప్ శ్రీనివాస్ పై పూలు చల్లి నిలువెత్తు చిత్రపటాన్ని ఆదిశ్రీనివాస్‌కు శుభాశిస్సులు అందించారు.112 పుస్తకాలు ఆవిష్కరించారు.ఆయన ఎత్తు ఉన్న చిత్రపటాన్ని అందించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ గుండాడి రాంరెడ్డి,మెండె శ్రీనివాస్,తిరుపతిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దొమ్మాటినర్సయ్య,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వంగగిరిధర్‌రెడ్డి,నర్సయ్య,మల్లారెడ్డి,వడ్నాల దేవ్,గంట బుచ్చాగౌడ్,అనవేని రవి.బండారిబాల్‌రెడ్డి,నందికిషన్ తదీతరులు విప్ వెంటున్నారు.

## త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక రంజాన్

### రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రంజాన్ పర్వదినం పవిత్రత, త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక అని, అన్ని మతాల ప్రజలు స్నేహభావంతో కలిసి మెలిసి ఉండాలని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సోమవారం రంజాన్ పండుగ పురస్కరించుకొని గోదావరిఖనిలోని శారదానగర్, రామగుండం, ఎన్‌టిపిసి, ఫోరింక్లయిన్ ఈద్గాల వద్ద నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముస్లింలతో కలసి ప్రార్థనలు చేశారు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో ఈద్గాలు, ఖబ్రస్థాన్‌ల అభివృద్ధికి రూ.4 కోట్లు, షాదీఖానాకు రూ.2 కోట్లు విడుదల చేయించినట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రామగుండం ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## భూముల వేలం నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి

### బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు

**ప్రజాపక్షం/చందుర్తి;** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం ద్వార అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు ఈర్లపల్లి రాజు డిమాండ్ చేశారు.400 ఎకరాల హెచ్‌సియు భూములను అమ్మడానికే విద్యాశాఖను ముఖ్యమంత్రి తన దగ్గర పెట్టుకున్నారా? అని ప్రశ్నించారు.ఉగాది పండగ రోజు హెచ్‌సియు విద్యార్థులపై పోలీసుల లాఠీ చార్జీ , అరెస్టులు అరాచకమని ఆవేదన చెందారు.పోలీసుల దాడులతో ప్రశ్నించే గొంతులను అణచివేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమా అంటూ అది ప్రజాస్వామ్యానికి వెన్నుపోటుగా పెర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే భూముల వేలం నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు.

## నూతన వాహనాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు

**ప్రజాపక్షం/ ముత్తారం :** మచ్చుపేట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు పార్లపల్లి సంపత్ నూతన వాహనం కొనుగోలు చేసిన సందర్భంగా సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాహన ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్‌పిటిసి చొప్పరి సదానందం పాల్గొని, సంపత్ కుటుంబ సభ్యులతో కలిసి ఎర్టిగా వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కనక సోమేశ్వరునికి భక్తుల ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/మల్లాపూర్:** పురాతన ఆలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీ కనక సోమేశ్వర కొండపై వెలసిన సోమేశ్వర ఆలయంలో సోమవారం పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు జరిపించారు. ఉదయం నుండి భక్తులు కాలి నడకన కొండపైకి చేరుకుని పూజలు నిర్వహించగా ఉండకుండా గ్రామానికి చెందిన దాతలు దానవేని రాజన్న లక్ష్మి దంపతుల సహకారంతో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సంఘ రాజన్న, వైస్ చైర్మన్ ఇల్లెందుల తుకారాం కమిటీ సభ్యులు ముస్కెరి రమేష్, భక్తులు తదితరులు ఉన్నారు.

## సీతారాముల కల్యాణం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** త్రేతా యుగం కాలం నాటి పురాతన ఆలయంగా పేరొందిన వాల్గొండ గోదావరి నదీ తీరాన ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయంలో శ్రీ రామనవమిని పురస్కరించుకుని జరిగే కళ్యాణాన్ని విజయవంతం చేయాలని శ్రీ రామలింగేశ్వర ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు అన్నారు. ఈ మేరకు ఆదివారం కళ్యాణానికి రుపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించి పెద్ద ఎత్తున భక్తులు సీతారాముల కల్యాణం వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

## కొండ మైసమ్మ ప్రజలందరిని చల్లగా చూడాలి

### వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజాపక్షం/కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని కొండ మైసమ్మ జాతర మహోత్సవంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కొండ మైసమ్మను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొండ మైసమ్మ జాతరకు హాజరైన చల్మెడ

**ప్రజాపక్షం/కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని కొండ మైసమ్మ జాతరకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మి నర్సింహరావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారికి ముందుగా గ్రామస్థులు, నాయకులు స్వాగతం పలికారు. అనంతరం మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు తీశారు. ఈ వేడుకలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, బండ నర్సయ్య, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, చంద్రయ్యగౌడ్, సంతోష్, గోపు పరశురాములు, శ్రీనివాస్, రత్నాకర్ రెడ్డి, గొట్టె లక్ష్మణ్, శివతేజ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుతా

### అధికారులు సహకరించాలి: ఎమ్మెల్యే మక్కన్‌సింగ్

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక ప్రాంతాన్ని సుందరనగరంగా తీర్చిదిద్దుతానని మున్సిపల్ అధికారులతోపాటు సింగరేణి, ఎన్‌టిపిసి, ఆర్‌ఎఫ్‌సిఎల్ అధికారులు సహకరించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కోరారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్, ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ, అధికారులతో కలిసి నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే సమీక్ష జరిపారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత రాకుండా తాను చూసుకుంటానని అధికారులు పనుల్లో వేగం పెంచాలని అన్నారు. వేసవి కాలంలో కాలనీల్లో నీటి ఎద్దడి ఏర్పడకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. రామగుండం నగరం పూర్తి స్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, నిర్మించడానికి డీపీఆర్ తయారు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రామగుండం పట్టణంలో రూ.200 కోట్ల అంచనా వ్యయంతో 27 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయన్నారు. ఫ్లైఓవర్, డబుల్ రోడ్డుతో రామగుండం పట్టణ ప్రాంతం త్వరలో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజీవ్ రహదారి సర్వీస్ రోడ్డు కూడ త్వరలో పూర్తి కానున్నందున ఇరువైపుల లాండ్ స్కేపింగ్ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. సమ్మక్క, సారాలమ్మ జాతర స్థలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అన్నారు. నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. 2ఎ మోరీ, 5 ఇంక్లయిన్ మోరీలను కలుపుతూ రోడ్డు నిర్మించాలన్నారు. ఈ రెండు వంతెనల వద్ద వర్షాకాలంలో నీరు నిలిచి ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన అన్నిచోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. శ్రీరామ నవమి పురస్కరించుకొని కోదండ రామాలయంలో నిర్వహించే వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలన్నారు. టియుఎఫ్ఐడిసి, 15వ ఆర్థిక సంఘం నిధులు, అమృత్ తదితర పథకాలతో ప్రతిపాదించిన పనుల పురోగతిని సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నగరపాలక డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, సింగరేణి ఆర్‌జి1 జీఎం డి.లలిత్‌కుమార్, ఆర్‌ఎఫ్‌సిఎల్ డీజీఎం రమేష్ ఠాకూర్, సీనియర్ మేనేజర్ వెంకటరెడ్డి, సింగరేణి ఎస్ఇ(సివిల్) వరప్రసాద్, సీనియర్ ఈవో లలిత, సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, ఎన్‌టిపిసి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సూర్యనారాయణ, నగరపాలక ఈఈ రామన్, వివిధ విభాగాల అధికారులు, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తాఫా, నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు



ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. స్నేహం, కరుణ, క్షమ, క్రమశిక్షణ, దయాగుణాలకు ప్రతీకగా రంజాన్ పర్వదినం నిలుస్తుందని, మానవాళి ఆదర్శంగా తీర్చిదిద్దుతోందని చెప్పారు. భగవంతుడి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

పెద్దపెల్లి జిల్లా వార్తలు

**పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రంజాన్ పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పట్టణంలోని చందపల్లి రోడ్డులోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంఎల్ఏ చింతకుంట విజయ రమణారావు, మాజీ ఎంఎల్ఏ దాసరి మనోహర్ రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ మానవతా విలువలకు, ప్రేమకు, శాంతికి ప్రతీక అని పేర్కొన్నారు. పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ, సిఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలకు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.



**ప్రజాపక్షం/ ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు, ముత్తారం, అడవి శ్రీరాంపూర్, కేషనపల్లి గ్రామాలతో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా మసీదుల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మతపెద్దలు రంజాన్ సందేశాన్ని ప్రజలకు వినిపించి దానగుణం కలిగి ఉండాలని, తనకు ఉన్నదాంట్లో దానం చేయడమే గొప్ప లక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని, మహ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు.

**ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు:** ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్, ముత్తారం గ్రామాలతో పాటు ఇతర గ్రామాల్లో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్‌పిటిసి చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్‌సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య ముస్లింలను ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లింలు నెలరోజుల పాటు

**వక్ఫ్ బిల్లుపై ముస్లింల నిరసన..**

నమాజ్ ముగిసిన అనంతరం ముస్లిం యువకులు నల్ల బ్యాడ్జీలు ధరించి, పార్లమెంటులో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం వఖ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాద బాధితుడి వైద్య ఖర్చులకు రూ.లు 1.27లక్షలు సాయం



**ప్రజాపక్షం/ధర్మపురి :** రోడ్డు ప్రమాదానికి గురై మంచానికి పరిమి తం అయి ఓ నిరుపేద బాధితుడికి వైద్యం కోసం ఫేస్ బుక్ మిత్రులు రూ.లు 1.27 లక్షలు సాయం అందించి అండగా నిలిచారు. వివరా లు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న చిత్తూరు జి ల్లా కేంద్రానికి చెందిన కోన నిరంజన్ బాబు ప్రయివేట్ కోచింగ్ సె ంటర్‌లో అటెండర్‌గా పనిచేస్తూ చిరు వేతనంతో జీవనం సాగిస్తున్నా రు. జనవరి నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు ఫ్రాక్చర్ అవడంతో పాటు వెన్నెముకకు తీవ్రగాయమై మంచానికే పరిమితం అ య్యాడు. వైద్య ఖర్చుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, వి షయం తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి మార్చి 3న ఫేస్‌బుక్‌లో పోస్టు చేసి సాయం చే యాలని కోరాడు. ఎన్నారైలు, ఇతర దాతలు బాధితుడి బ్యాంక్ ఖా తాకు రూ.లు 1.27 లక్షలు విరాళంగా అందించారు. దాతల విరాళాలతో వైద్య సేవలు కొనసాగుతున్నాయి.

## వైభవంగా వీరభద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలు



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలో శ్రీ వీరభద్రేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా జాతర ఉత్సవాలను సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ధూపం శివకుమార్ చేతుల మీదుగా హోమం అభిషేకం బోనాలతో పాటు బలి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం జాతర ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, కార్యదర్శులు లక్ష్మి శ్రీనివాస్, జగన్, రాజశేఖర్ గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## రైతుల అభివృద్ధికి సహకార సంఘాల కృషి

### కొలనూరు సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు



**ప్రజాపక్షం/కోనరావుపేట:** రైతుల అభివృద్ధికి సహకార సంఘాల కృషి చేస్తున్నాయని కొలనూరు సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో సింగిల్ విండో సర్వ సభ్య సమావేశాన్ని చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి రాజేశం సంఘం ఆదాయ వ్యయాలను సభ్యులకు రైతులకు చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో సొసైటీ ప్రహరీ గోడతో పాటు నూతనంగా సుద్దాలలో ఎరువుల గోదాంలను నిర్మించుకోవడం జరిగిందన్నారు. సహకార సంఘాలు రైతు ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటును అందిస్తాయని అన్నారు. రైతులు సకాలంలో రుణాలను మిత్తి డబ్బులను చెల్లించి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ధాన్యం సేకరణలో ఎలాంటి కోతలు లేకుండా ధాన్యాన్ని సేకరించాలని అధికారులకు సూచించారు. సంఘం పరిధిలోని గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌళిక వసతులను కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ కాశవేని మహేష్, సిఇఒ రాజేశం, డైరెక్టర్లు, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి కిడ్నాప్, హత్య నేరాన్ని ఛేదించిన పోలీసులు

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : భిక్షాటనలో భార్యాభర్తల జంట కంటే, చిన్న పిల్లాడిని పెట్టుకొని భిక్షమెట్టుకొని మరో జంటకు ఎక్కవ డబ్బును అర్థిస్తున్నారన్న కుల్లుతో 14 నెల బాలుడు కైలాసను నిజామాబాద్ ఉమెన్స్ కాలేజ్ వద్ద ప్రహరీ గోడ పక్కన బండరాతితో కొట్టి హత్యచేసిన ఉదంతం నిజామాబాద్‌లో కలకలం సృష్టించింది. కేసును 1వ టౌన్ పోలీసులు ఒకరోజులో ఛేదించారు. ఇందుకు సంబంధించిన వివరాలను 1వ టౌన్ పోలీసు స్టేషన్ ఎస్ఐ బి. రఘుపతి వెల్లడించారు. కాశీనాథ్ కమలాబాయి (40), ఈనెల 27న ఉదయం 10 గంటల సమయంలో బిలోలి నుండి నిజామాబాద్‌కు రంజాన్ సందర్భంగా భిక్షాటన చేయడానికి తన పెద్ద కూతురు శివాని, చిన్న కూతురు రోజా తన చిన్నకుమారుడైన కైలాస్ (14 నెలలు) అందరు కలిసి నిజామాబాద్ వచ్చారు. తన పెద్ద కూతురు, చిన్నకూతురు ఆర్‌టిసి బస్టాండ్‌లో పడుకోగా 27న రాత్రి 10 గంటలకు తన కుమారుడైన కైలాస్ ఇద్దరు కలిసి రైల్వేస్టేషన్ వద్ద పడుకోగా మద్యలో మెలకువ వచ్చి సుమారు 11 గంటలకు లేచి చూసేసరికి తన చిన్న కుమారుడిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసకొని వెళ్లిపోయారని పోలీసులలకు



ఫిర్యాదు చేయగా వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిజామాబాద్ సిపి ఉత్తర్వుల మేరకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కేసు ఛేదించారు. సిసి ఫుటేజ్ ఆధారంగా నేరస్తులను గుర్తించి గాలింపు చర్యలు చేపట్టారు. 31 ఉదయం 9.30 గంటల సమయంలో వారు మాస్కులు ధరించి మాలపల్లి మసీద్ వద్ద భిక్షాటన చేస్తుండగా వారిన గుర్తించారు. వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి పేర్లు బోస్లే మాలబాయి (52), గోపాల్ బోస్లే (33) సరస్వతినగర్, ధర్మాబాద్‌కు చెందినవారు. కమలాబాయి, నేరస్తులు ఇద్దరు పండగ, ఇతర సందర్భాలలో భిక్షాటన చేసుకునేటపుడు ఫిర్యాదుదారురాలైన కమలాబాయి తన చిన్న కొడుకు కైలాస్‌ను అడ్డుపెట్టుకొని భిక్షాటన చేసుకునేటపుడు కమలబాయి ఎక్కువ మొత్తంలో డబ్బులు వస్తుండేవి. తమకు తక్కువగా వస్తుండేవని, కమలాబాయ్ భర్త గంగాధర్‌ను కమలాబాయి చంపిందని మాలాబాయి, అతని కొడుకు గోపాల్ ఈ విషయాన్ని మనసులో పెట్టుకొని కమలాబాయి కుమారుడైన కైలాస్‌ను తీసుకెళ్లి నిజామాబాద్ ఉమెన్స్ కాలేజ్ వద్ద ప్రహరీ గోడకు బాలుడైన కైలాస్‌ను పెద్ద బండరాయితో మోది హతమార్చారు. బాలుడి హత్యకు కారకులైన వీరిని అరెస్టుచేసి రిమాండ్ కోసం కోర్టులో హాజరుపరిచినట్టు పోలీసులు తెలిపారు. కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీసు అభినందించారు.

## బోధన్ ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా సిపి



ప్రజాపక్షం/బోధన్: నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని నర్సి రోడ్డులో గల ఈద్గా వద్ద రంజాన్ పండగ సందర్భంగా బోధన్ ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు ఏసిన బందోబస్తు ఏర్పాట్లను సోమవారం జిల్లా పోలీస్ కమీషనర్ సాయి చైతన్య పరిశీలించారు. రంజాన్ పండగ పర్వదినం సందర్భంగా మైనార్టీ సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. సిపి వెంట బోధన్ ఏసిపి శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్, పట్టణ సీఐ వెంకట నారాయణ, ఎస్సై లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా రంజాన్ పండగ



ప్రజాపక్షం/ఎడపల్లి: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నెల రోజులుగా ఆధ్యాత్మిక చింతనలో గడిపిన ముస్లింలు, ధానధర్మాల పండగ భావించే ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) ను సోమవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. సామరస్య భావాలకు, సమున్నత జీవన విధానానికి ప్రతీకగా, పరస్పర ప్రేమ శాంతి, సహనాన్ని ప్రబోధించిన రోజుగా భావించే ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా మండల కేంద్రంతో పాటు నెహ్రూ నగర్, జాన్కంపేట్, కుర్నాపల్లి, మంగల్ పహాడ్, ఏఆర్పీ క్యాంప్ గ్రామాల్లో ముస్తాబు చేసిన ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గత నెల 2వ తేది నుంచి రంజాన్ మాసం ప్రారంభం కాగా సోమవారంతో ముగిసింది. పండగ రోజున ముస్లింలు ఉదయమే స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ఈద్గాల వద్ద మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీదులో, ఈద్గాలో ప్రార్థనల అనంతరం మత పెద్దల సందేశాలను శ్రద్ధగా విని ఒకరినొక్కరు ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు (ఈద్ ముబారక్) తెలుపుకున్నారు.

## కోనాపూర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు



ప్రజాపక్షం / బాన్సువాడ : బాన్సువాడ మండలంలోని కోనాపూర్ గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని మాజీ సర్పంచ్ వెంకట్‌రమణారావు దేశ్‌ముఖ్ మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు రంజాన్ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో జరుపుకోవా లన్నారు. కార్యక్రమంలో షకుర్, మోహిన్, హైమద్, లతీఫ్, మసూద్, యూసుఫ్, రఫీక్ మైనార్టీలు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

ప్రజాపక్షం/బోధన్ : సహకార సంఘాల బలోపేతానికి ఒకరినొక్కరూ సహకారాలు అందిస్తూ సహకార వ్యవస్థను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేయాలని సాలూరా మండల కేంద్రం సహకార సంఘం అధ్యక్షుడు అల్లె జనార్ధన్ అన్నారు. సోమవారం నిజా మాబాద్ జిల్లా సాలూరా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో అల్లే జనార్ధన్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 2024–25 ఆర్థ వార్షిక నివేదికను 2023–24 అడిట్ నివేదికను సహకార సంఘం కార్యదర్శి బస్వంత్ రావు సభలో ప్రవేశ పెట్టారు. సంభం లావాదేవీల వివరాలు చదివి విన్పించారు. ఈ విషయంపై సభలో సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు అల్లే జనార్ధన్ మాట్లాడుతూ.. సాలూరా సహ కార సంఘం అభివృద్ధికి అన్ని రకాల సహకారాలు అం దిస్తున్న బోధన్ ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డికి, బ్యాంక్ చైర్మన్ కుంట రమేష్ రెడ్డి కి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతు రుణమాఫీ సంఘం ద్వారా 619సభ్యులకు గాను 324 సభ్యులకు వచ్చిందని, మిగతా సభ్యులకు కూడా త్వరగా




వర్తింపచేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. రెండు లక్షల పైన కూడిన రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేయా లని, వరి, సన్ ఫ్లవర్ పంటల కొనుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని సభలో సభ్యులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పర్సన్స్ ఇన్‌చార్జి మెంబర్లు సందీప్ రెడ్డి, ముట్టెన్ గంగారాం, దేవేందర్ పటేల్, శివకాంత్ పటేల్, సంగెపు భూమన్న, బచ్చు సాయిలు, కంటే హోల్డప్ప, ఏఎంసి డైరెక్టర్ సంగెపు భూమన్న, సాయిరెడ్డి, సాయిలు, శివరాజ్, వీరేష్, లక్ష్మ ణ్, శ్రీకాంత్, శంకర్, లింగయ్య, క్రిబ్ కో మేనేజర్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ప్రజాపక్షం/చొప్పదండి : వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు అన్నారు. చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో పట్టణానికి చెందిన ఎస్‌బిఐ బ్యాంకు క్లర్క్ పిట్టల అనూష తన తండ్రి లచ్చయ్య, నానమ్మ తాతయ్య వెంకటయ్య లక్ష్మి ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కమిషనర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర గ్రామాల నుంచి చొప్పదండి పట్టణానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, ఎస్‌బిఐ బ్యాంకు క్లర్క్ కల్పన, అనూష కుటుంబ సభ్యులు రాజ లక్ష్మి, మధు, రాజు, నాగరాజు, కొలిమి కుంట మాజీ సర్పంచ్ మల్లేశం, పెద్దెల్లి శ్రీను తదితరులున్నారు.

## నవోదయలో ప్రభంజనం సృష్టిస్తున్న ద్రోణ విద్యార్థులు

### నాలుగేళ్లుగా జిల్లా మొదటి స్థానం సాధించిన ద్రోణ విద్యార్థులు

ప్రజాపక్షం / బాన్సువాడ : విద్యార్థులను అత్యుత్తమంగా ఉపాధ్యాయులతోపాటు విద్యార్థికి చదువు పట్ల నిబద్ధత ఏకాగ్రతతో ఉంటే ఎటువంటి లక్ష్యాలైన సాధించవచ్చని ద్రోణ నవోదయ విద్యార్థులు ఆచరణలో చూపెడుతు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. బాన్సువాడ పట్టణంలోని ద్రోణ నవోదయ కోచింగ్ సెంటర్ 2022 సంతవ్సరం నుంచి 2025 వరకు వరుసగా నాలుగేళ్లుగా జిల్లామొదటి స్థానాన్ని సాధించి విద్యారంగంలో తమ ప్రస్తానాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ఎంతో ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ద్రోణ నిర్వాహకులను అభినందిస్తున్నారు. ఇటీవల నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కేంద్రానికి చెందిన 11 మంది విద్యార్థులు నవోదయ




పాఠశాలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు. 2025 సంవత్సరానికి గాను జిల్లాలో మొదటి స్థానాన్ని సాధించిన సాయి అనుదీప్ రెడ్డి, ద్వితీయస్థానం అనుదీప్ గౌడ్‌లకు ద్రోణ యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు అభినందిస్తున్నారు.

**అరుదైన రికార్డులు సృష్టిస్తున్న ద్రోణ విద్యాసంస్థ**

విద్యార్థికి క్రమశిక్షణతోపాటు ఉత్తమ విద్య అందించే దిశగా ద్రోణ కోచింగ్ కేంద్రం 2019లో ప్రారంభమై ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటు విద్యార్థులను ఏడాది ఏడాది తమ రికార్డులను పదిలం చేసుకుంటు ఉమ్మడి జిల్లా స్థాయిలో తమకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. విద్యార్థి సమాజంలో ఉన్నతంగా ఎదిగేందుకు ప్రాథమిక విద్య ఎంతో ముఖ్యమని విద్యార్తికి బలమైన పునాది ప్రాథమిక విద్యేనని విద్యార్థులను నవోదయ, సైనిక్ పాఠశాలలకు ఎంపికవుతున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతుండడంతో విద్యార్థులు తమ పిల్లలకు ద్రోణలో కోచింగ్ ఇప్పించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

## బాన్సువాడ రంజాన్ వేడుకల్లో పాల్గొన్న పోచారం, కాసుల



ప్రజాపక్షం/బాన్సువాడ : బాన్సువాడ పట్టణంలో రంజాన్ సందర్భంగా ఈద్గా వద్ద మైనార్టీలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీలకు రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్‌చైర్మన్ కాసుల బాలరాజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లింలను ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఎంతో కఠిన ఉపవాస దీక్షలు ఉంటూ రంజాన్ పండుగను జరుపుకోవడం అభినందనీయమని, ముస్లింలు కుటుంబ సభ్యులతో ఆనందంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, నార్ల సురేష్ గుప్తా, అలీబిన్ అబ్దుల్లా, సాహెబ్, ఏజాస్, రహిస్, నార్ల రవిందర్, గురువినయ్, పిట్ల శ్రీధర్, నార్ల నందకిషోర్, అమీర్ చావుస్, లింగమేశ్వర్, హకీమ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ



**ప్రజాపక్షం/కాసిపేట** : బెల్లంపల్లి ఎంఎల్ఎ గడ్డం వినోద్ ఆదేశాల మేరకు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ, జగిత్యాల జిల్లా ఇంచార్జ్, కాసిపేట మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో కాసిపేట మండల కేంద్రంలో సిఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, మండల సీనియర్ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. రత్నం ప్రదీప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింతగా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



**ప్రజాపక్షం/ మందమర్రి** : వేసవికాలం దృష్టిలో పెట్టుకుని స్థానిక సింగరేణి డిస్పెన్సరీ పక్కన మందమర్రి రూరల్ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మందమర్రి చుట్టుపక్కల గ్రామాలైన ఆవడం, మామిడిగట్టు, జెండా వెంకటాపూర్, ఆదిల్‌పేట్, పొన్నారం, సారంగపల్లి, చిర్రకుంట గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆలయ పూజారికి సన్మానం

**ప్రజాపక్షం/ జన్నారం**: జన్నారం మండల కేంద్రంలో సోమవారం ఉగాది పండుగను పురస్కరించుకొని శ్రీ మద్విరాట్ పోతు లూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ పూజారి కల్వ కోట నందయ్య దంపతులకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అఖిల భారత విశ్వకర్మ సంఘం అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్, గౌరవ అధ్యక్షులు యశోద గురువయ్య ఆధ్వర్యంలో పూజారి దంపతులకు నూతన వస్త్రాలు బహూకరించి, ఆలయ అభివృద్ధికి వారి కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు, భక్తులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శవపేటిక అందజేత



**ప్రజాపక్షం/ జన్నారం** : జన్నారం మండలం రోటిగూడ గ్రామంలో గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సభ్యులు విరాళాలు సేకరించి శవపేటిక కొనుగోలు చేసి, గ్రామపంచాయతీకి అందజేశారని సమితి అధ్యక్షుడు ఉప్పు మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపకుడు సేపూరి గోపాల్ మాట్లాడుతూ, రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నిరంతరం కార్మికులకు సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గల్ఫ్ కార్మికులకు మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం జిఒ 205 విడుదల చేయడం ద్వారా కొంతవరకు న్యాయం జరిగిందని తెలిపారు. తక్షణమే గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేసి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. శవపేటిక మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని, అవసరమైన వారు 9999753990 (సేపూరి గోపాల్), 9888999974 (పొలాజీ శ్రీనివాస్), 6305174200 (శివనూరి శ్రీనివాస్) నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సభ్యులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, చింతగూడ గల్ఫ్ సంఘం నాయకులు, తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ పవిత్రతకు, మానవతా విలువలకు ప్రతీక



బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బాదావత్ పూర్ణ చందర్

**ప్రజాపక్షం, జన్నారం** : రంజాన్ మాసం పవిత్రతకు, మానవతా విలువలకు ప్రతీకగా నిలుస్తుందని, ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్ష పాటించడం గొప్ప విశేషమని బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బాదావత్ పూర్ణ చందర్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం జన్నారం మండలంలోని బిఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఫజల్ ఖాన్ నివాసానికి వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రంజాన్ పండుగ ప్రేమ, సామరస్యాన్ని పెంపొందించేందుకు గొప్ప అవకాశం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ జన్నారం మండల అధ్యక్షుడు రాజారాం రెడ్డి, మండల జనరల్ సెక్రటరీ జనార్ధన్, కామన్‌పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి విక్రమ్ రావు, మండల సీనియర్ నాయకులు రాగుల శంకర్, కమ్మల విజయ్ ధర్మ, పూర్ణన్న యువసేన సభ్యులు పోడేటి నరేష్ గౌడ్, పట్నాల్ ప్రశాంత్, అజ్మీర్ రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలపై నాల్గవ స్ట్రక్చర్ సమావేశం



**ప్రజాపక్షం/ మందమర్రి** : మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ అధ్యక్షతన (ఏఐటియుసి) గుర్తింపు కార్మిక సంఘం నాయకులతో నాల్గవ స్ట్రక్చర్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కార్మికుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలు, సంస్థ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో మందమర్రి, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ ఏరియాలకు చెందిన కార్మికుల సమస్యలు ప్రస్తావించారు. సోమగూడెం భరత్ కాలనీలో ఓపెన్ జిమ్, స్టేజ్ మరమ్మతులు, గ్రౌండ్ లెవెలింగ్, వాకింగ్ ట్రాక్, మరుగుదొడ్ల నిర్మాణం, బెల్లంపల్లి కాలనీలో బిటి రోడ్లు, సరిపడా నీటి పంపిణీ, రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్‌లో ఎండోస్కోపీ సదుపాయం, పిఎంఇ పరీక్షలు తప్పనిసరి చేయడం వంటి అంశాలపై చర్చించారు. రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్, గ్రాట్యుటీ పెండింగ్ కేసుల పరిష్కారం కోసం అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి నాయకులు కోరారు. ఈ సందర్భంగా జిఎం జి.దేవేందర్ మాట్లాడుతూ, సింగరేణి అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని, ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతోపాటు ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. కార్మికులు సూచించిన సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సింగరేణి అభివృద్ధి కోసం కార్మికుల సహకారం కొనసాగాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఓటు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, డిజిఎం ఐడి రాజన్న, సివిల్ ఎస్.ఈ రాము, ఏఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, బ్రాంచ్ సెక్రటరీలు సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్,అక్బర్అలీ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్** : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలో రంజాన్ వేడుకలను ముస్లింలు సోదరులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ముస్లింలు కొత్త దుస్తులు ధరించి మసీదులకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. చిన్నాపెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని చింతగూడ కోయవాగు ఈద్గా వద్ద సిర్పూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ కన్వీనర్ లెండుగురె శ్యామ్‌రావు ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చింతగూడ కోయవాగు మాజీ ఉప సర్పంచ్ ఆదె రాజు, నాయకులు ఆదె శ్రీను, కామ్రే విజయ్, కార్యకర్తలు ఉన్నారు. అదే విధంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా మాజీ జిల్లా జడ్పి చైర్మన్ కోనేరు కృష్ణారావు ఈద్గా వద్ద మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, మాజీ మండల కోఆప్షన్ మహబూబ్ ఖాన్, నాయకులు కలీంతో పాటు ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. చింతగూడ మాజీ ఎంపిటిసి నాగేందర్, నాయకులు,విలాస్, నరేందర్, ఉన్నారు. పండుగ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా ఉగాది వేడుకలు



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్** : ఉగాది పండగను పురస్కరించుకొని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం రాత్రి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో వేద పండితుడు మధుకర్ శర్మ విశ్వవసు నూతన సంవత్సర పంచాంగాన్ని చదివి వినిపించారు. నూతన సంవత్సరంలో రాశుల వారీగా కలిగే గోచార ఫలితాలను వివరించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం ఆసిఫాబాద్ కవుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు పాత శ్రీనివాస్, కార్యదర్శి కృష్ణమూర్తి, క్లబ్ అంతర్జాతీయ సభ్యులు గంధం శ్రీనివాస్, గుండా ప్రమోద్, చిలువేరి వెంకటేశ్వర్, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్‌లో రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. ఈద్‌ఉల్‌ఫితర్‌ను పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్ష అనంతరం ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు. ఆసిఫాబాద్ ఎంఎల్‌ఎ కోవ లక్ష్మీ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ జీవితంలో ప్రేమ, వెలుగు, సామరస్యాన్ని పెంపొందించాలన్నారు. ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ మర్సుకోల సరస్వతి, సింగిల్ విండో చైర్మన్ అలి బిన్ అహ్మద్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జాబరి రవీందర్, టౌన్ అధ్యక్షుడు హైమద్, నిసార్, హైమాద్, అమర్, అబ్దుల్లా, అన్వర్ దూడల, అశోక్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## తీపి చేదు సమ్మేళనమే సంస్కృతి

సిఐ శశిధర్ రెడ్డి



**ప్రజాపక్షం/ మందమర్రి** : స్థానిక మార్కెట్ సెంటర్‌లో ఉగాది పండుగను పురస్కరించుకుని యూత్ కాంగ్రెస్, సోషల్ మీడియా వారియర్స్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఉగాది పచ్చడి పంపిణీ చేసి, ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఇంత ఘనంగా పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు గుడ్ల రమేష్, మంద తిరుమల రెడ్డి, బండి శంకర్, రాయబారపు కిరణ్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాచర్ల గణేష్, గడ్డం శ్రీను, విజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బియ్యపు రవి, సురేందర్, అన్వేష్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు

**ప్రజాపక్షం/ చింతలమానేపల్లి** : మండలంలో సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఐ ఇస్లావత్ నరేష్ మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంఎల్‌ఎ కోనేరు కోనప్ప బాబాసాగర్ గ్రామాన్ని సందర్శించి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు అందజేశారు.

## ఈస్‌గాం దేవాలయ అర్చకుడు సంతోష్ శర్మకు పురస్కారం

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్** : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయ అర్చకుడు ఇందారపు సంతోష్ శర్మ పురస్కారం అందుకున్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పర్వదిన వేడుకలు పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్య క్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్ , దేవాదాయ ధర్మాదాయ శాఖక మీషనర్ శ్రీధర్ లచే ఉగాది పురస్కారం అందించారు. సంతోష్ శర్మ అందించిన సేవలకు గాను ఈ పురస్కారం అందించినట్లు వారు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ నియోజకవర్గ మండలాలు నిర్మల్ పట్టణం నిర్మల్ రూరల్, మామడ, లక్ష్మణ్‌చందా, సోన్, సారంగాపూర్, నర్సాపూర్, దిలవార్పూర్, మండలాలకు చెందిన 137 లబ్ధిదారులకు రూ.45 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు బీజెఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు, మండలాల అధ్యక్షుడు మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇచ్చారి మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్ ముస్లిం సోదరులకు షాహిద్ భాయ్, ఆఫ్జుల్ల ఖాన్,జాకీర్,జాఫర్,మాక్షుద్ వారి నివాసానికి వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చేంద్రే మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఓం ప్రకాష్ లడ్డ రామచంద్ర రెడ్డి,ముత్యం రెడ్డి,గంగారెడ్డి దేవిదాస్ శరత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అదుపు తప్పి బోర్ల పడ్డ లారీ



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని గాండ్లపేట్ గ్రామానికి అతి సమీపంలో జాతీయ రహదారిపై వెళ్తున్న లారీ రోడ్డు పక్కన ఈ నెల 30న పడిపోయింది. ఆదివారం గుడివాడ నుంచి ఇండోర్ మధ్యప్రదేశ్ కి మినుముల లోడ్ తో వెళ్తున్న అశోక్ లేలాండ్ ట్రక్ నంబర్ ఎంపీ 09 హెచ్‌హెచ్ 9897 నంబర్ గల వాహనం మార్గమధ్యలో రాత్రి 12గంటల సమయంలో ఎన్ హెచ్63రోడ్ మీద గాండ్లపేట్ గ్రామ శివారులో గల మూల మలుపు వద్ద అదుపు తప్పి బోర్ల పడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేవని ఎస్సై బి.విక్రమ్ సోమవారం తెలిపారు.

# నర్సింగ్ విద్యార్థులకు మెరుగైన శిక్షణ

### సిఅండ్ ఎండి ఎన్. బలరాం నాయక్



**ప్రజాపక్షం/ మందమర్రి :** నర్సింగ్ విద్యార్థులకు మెరుగైన విద్య, శిక్షణ అందించేందుకు సింగరేణి ఎప్పుడూ ముందుంటుందని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం నాయక్ తెలిపారు. సోమవారం సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లో 3.46 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన నర్సింగ్ కళాశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లో అత్యాధునిక సౌకర్యాలతో నూతన భవనాన్ని నిర్మించామని, ప్రస్తుతం జీఎన్ఎం నర్సింగ్ కోర్సుతో పాటు భవిష్యత్తులో బిఎస్‌సి నర్సింగ్ కోర్సును ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 825 మంది నర్సింగ్ విద్యార్థులు ఇక్కడ విద్యను పూర్తి చేసుకున్నారని, వారిలో 500 మంది సింగరేణిలో, 200 మంది ప్రభుత్వ ఆసుపత్రుల్లో, 153 మంది విదేశాల్లో, ప్రైవేటు ఆసుపత్రుల్లో సేవలందిస్తున్నారని వివరించారు. సింగరేణి హాస్పిటళ్లను ఆధునీకరించామని, త్వరలో మెయిన్ హాస్పిటల్‌లో సిటి, ఎంఆర్ఐ స్కాన్ ప్రారంభించనున్నామని తెలిపారు. ఇకపై రోగులను ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా సింగరేణి హాస్పిటళ్లలోనే చికిత్స అందించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు, కే.వెంకటేశ్వర్లు, ఎల్.వి. సూర్యనారాయణ, సిఎంఓ పి.సుజాత, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణమూర్తి, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటాచారి, ఇతర అధికారులు, నర్సింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూముల ఆక్రమణను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలి

### పిడిఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి వాగ్మారే మహేందర్..



**ప్రజాపక్షం/బైంసా :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నిన్న సాయంత్రం యూనివర్సిటీ భూమి అక్రమనను అడ్డుకున్న యూనివర్సిటీ విద్యార్థులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ,ఈ రోజు బైంసా డివిజన్ కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థుల ఐక్యత(పి.డి.ఎస్.యూ) ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర కోశాధికారి వాగ్మారే మహేందర్ మాట్లాడుతూ..హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమించుకొని వేల వేసేందుకు సిద్ధమైందని కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారుల దాహం తీర్చేందుకే భూముల అమ్మకానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని పి.డిఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై అవేదన వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టును పి.డి.ఎస్.యు తీవ్రంగా ఖండిస్తుందనీ అన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి పోలీసులు వెనకకు వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని భూముల అమ్మకాన్ని విరమించుకోవాలి.లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉదృతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షుడు పవార్ కిరణ్,జిల్లా నాయకురాలు దుర్గ,చంద్రమౌళి,సంతోష్‌పాల్గొన్నారు.

## అలరించిన శ్రీ విశ్వావసు నామ ఉగాది ఉత్సవ వేడుకలు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** శ్రీ విశ్వావసు నామ ఉగాది మహా పర్వదినాన్ని పురస్కరించుకొని ఉగాది ఉత్సవ సమితి ఆధ్వర్యంలోని నిర్మల్ శివాజీ చౌక్ నందు ఆర్.కె కన్వెన్షన్ లో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.తొలుత ఉగాది యజ్ఞ హోమం నిర్వహించుకొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభించారు.శ్రీ లక్ష్మీ నరసింహామూర్తి చేత పంచాంగ శ్రవణం తర్వాత శారతా మాత పీట వ్యవస్థాపకులు తడపాకల్ శ్రీ సచ్చిదానంద స్వామి చేత ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది.ప్రత్యేక ఆకర్షణగా విచ్చేసిన జబర్దస్త్ వినోదిని,సునామీ సుధాకర్,గడ్డం నవీన్ కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.చిన్నారుల చేత ప్రత్యేకంగా శాస్త్రీయ నృత్యాలు,జానపద నాట్య ప్రదర్శనలు ప్రేక్షకులను మరింత రంజింప చేశాయి.పాటే మా ప్రాణం బృందం యొక్క సంగీత విభావరి కూడా ఆకట్టుకుంది.జబర్దస్త్ వినోద్ సునామి సుధాకర్ గడ్డం నవీన్ రహస్య హాస్యవల్లరి ప్రేక్షకులు నవ్వుల వర్షం కురిపించింది.ఈ సందర్భంగా పాల్గొన్న కళాకారులకు జ్ఞాపికలు,శాలువలతో సన్మానించారు.ఉగాది సందర్భంగా పంపిణీ చేసిన ఉగాది పచ్చడి,పులిహోర చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉగాది ఉత్సవ సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు పోన్నం నారాయణ గౌడ్,అధ్యక్షుడు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు,డాక్టర్ దామెర రాములు,పోడేల్లి చిన్నయ్య,నవయుగ మూర్తి,డాక్టర్ వేణుగోపాలకృష్ణ డాక్టర్ రఘునందన్ రెడ్డి,డాక్టర్ డిఎల్ఎన్ రెడ్డి,శ్రీమతి యోగ అన్నపూర్ణ,శనివారపు నాగరాజు,నాట్య గురువులు శ్రీమతి నవ్య వినయ్, శ్రీమతి అంజలి రెడ్డి,గోనుగొప్పుల రాజశేఖర్,జీవన్ గౌడ్,బన్నీ ,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనలు



**ప్రజాప్రక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లావ్యాప్తంగా రంజాన్ పండగను పురస్కరించుకుని సోమవారం ఈద్ ఉల్ పితర్ సంబరాలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అలయ్, బలయ చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మొదటగా పండగ విశేషాలు గుర్చి తెలుపుతూ మొదటి నెలవంకతో ప్రారంభమైన రంజాన్ మాసం కఠిన నియమ నిష్టలతో ఉపవాసాలు చేస్తారని చివరి నెలవంక కనిపించిన మరుసటి రోజు ఈద్ ఉల్ ఫితర్ పండగను ఘనంగా నిర్వహించుకుంటామని తెలిపారు. ఈ సంవత్సరం కూడా ప్రజలు సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అల్లాను ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

## వాడవాడలా రంజాన్ వేడుకలు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని మండలం కేంద్రంతో పాటు రాజుర,పిప్రిల్ నగర్ కాండ్లి గ్రామాలలో రంజాన్ వేడుకలను మసీదుల వద్ద ప్రార్థనలు నిర్వహించి ఘనంగా జరుపుకున్నారు.



**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని ఆయా గ్రామాల నుంచి మండల కేంద్రంలోని ఈద్గ వద్దకు ముస్లిం సోదరులు వచ్చి రంజాన్ పండగ ప్రార్థనలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్‌లు ముస్లిం సోదరులకు ఈద్గా వద్ద ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు పెద్దలు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలిపారు.



**ప్రజాపక్షం/ముధోల్ :** మండల కేంద్రమైన ముధోల్‌తో పాటు మ ండలంలోని ఆయా గ్రామాలలో సోమవారం ముస్లిం సోదరులు పవిత్ర పండుగైన రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా ఈద్గా వద్ద బందోబస్తును పర్యవేక్షించిన సీఐ మల్లేష్,ఎస్సై సంజీవ్ కుమార్ సైతం ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ఇచ్చారి మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్ ముస్లిం సోదరులకు షాహిద్ భాయ్, ఆఫ్జుల్ల ఖాన్,జాకీర్,జాఫర్,మాక్షుద్ వారి నివాసానికి వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఓం ప్రకాష్ లడ్డ రామచంద్ర రెడ్డి,ముత్యం రెడ్డి,గంగారెడ్డి దేవిదాస్ శరత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** నెల రోజుల పాటు జరిగే అత్యంత భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు నియ మ నిష్ఠలతో ముస్లిం సోద రులు తరతరాలుగా ఆచరిస్తూ వస్తున్న రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ అన్నారు.ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని ఈద్గా వద్ద జరిగిన రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొనీ ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మజీద్,పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్,నేతశ్యామ్ సచిన్,ముస్లిం మత పెద్దలు యువకులు చిన్నారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో, మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ముస్లింలు ఘనంగా రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. ఉదయం ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మిత్రులకు పాయసం పంచి తమ సంతోషం వ్యక్తం చేశారు. ఈ వేడుకలలో నాయకుల శ్రేయోభిలాషులు హాజరయ్యారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** రంజాన్ వేడుకలు సోమవారం జనగామ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. జనగామ పట్టణంలోని సూర్యపేటలో రోడ్డులో గల ఈద్గాతో పాటు స్టేషన్‌ఘనపూర్, పాలకుర్తి, రఘునాథపల్లి తదితర మండల కేంద్రాలు, గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు చేసి ఉపవాస దీక్షల్ని వదిలారు. జనగామలోని సూర్యపేట రోడ్డులో గల ఈద్గా వద్ద జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్‌తో పాటు, కలెక్టరేట్ ఏఓ మన్సూర్ తదితరులు ప్రార్థనలు చేశారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరన్‌కుమార్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డిసిపి రాజమహేంద్రనాయక్, ఏసిపి నితిన్ చేతన్‌తో పాటు టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు ఖాజా షరీఫ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శివరాజ్ యాదవ్, టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు కెవిఎల్ఎన్‌రెడ్డి, సౌడ రమేష్, టిడిపి నాయకులు జేరిపోతుల కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డితో పాటు రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, అధికారులు, మున్సిపల్ మాజీ ఛైర్మన్లు, మాజీ వార్డు సభ్యులు ఈద్గా వద్ద ముస్లింలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషను కలిసి ముస్లీం పద్ధతిలో అలాయ్ బలాయ్ తీసుకొని శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ముస్లింలు రాజకీయ నాయకులను ఇంటికి విందుకు ఆహ్వానించగా వెళ్లి వారి కుటుంభ సభ్యులతో కలిసి విందు ఆరగించారు. ఎండ తీవ్రత నేపథ్యంలో ముస్లింలు ప్రార్థనలు చేసే ఈద్గా వద్ద నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేశారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల అనంతరం వారి కుటుంబీకుల సమాదుల వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించారు. చిన్న పిల్లవాడితో సహాయ వృద్ధుల వరకు కొత్తబట్టలు ధరించి రంజాన్ పండుగను చేసుకున్నారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు ఉన్న ముస్లింలకు ఆదివారం నెల వంక కనిపించడంతో సోమవారం రంజాన పండగనలు జరుపుకోగా అనేక మంది వారికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషను రాజకీయ నాయకులు, అధికారులు, ప్రముఖులు కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ సైతం జిల్లాలోని ముస్లీం సోదలుకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

**రంజాన్ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు:** రంజాన్ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్ కమిటి ఛైర్మన్ శివరాజ్‌యాదవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పాల్గొని ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డితో ఆపటు మైనార్టీ నాయకులు జమాన్ షరీఫ్, జాఫర్ షరీఫ్, హర్షద్, అజార్, ముజ్జు, ఇస్మాయిల్, అజమ్ కాంగ్రెస్ నాయకులు కడారు ప్రవీణ్‌కుమార్, మచ్చ ప్రవీన్, బక్క శ్రీనివాస్, మచ్చ ప్రవీన్, యూత్ కాంగ్రెస్ నాయకులతో పాలు పలువురు కలసి ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఢిల్లీ ధర్నాకు బయలుదేరిన బిసి ఇంటలెక్చువల్ ఫోరం బృందం

**ప్రజాపక్షం/కాజీపేట :** సోమవారం మధ్యాహ్నం బీసీ ఇంటలెక్చువల్ ఫోరం బృందం ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాకు కాజీపేట నుండి బయలుదేరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉద్యోగ రాజకీయ, రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో బిల్లు ఆమోదించింది. అయితే రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్ల పెంపుదలను సుప్రీంకోర్టు పరిధి నుండి మినహాయించి రక్షించాలంటే వాటిని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 9వ(తొమ్మిదవ) షెడ్యూల్లో పెట్టాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ రెండున ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం బృందం బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కోఆర్డినేటర్ దేశం కోసం ప్రకాష్ ,చీఫ్ కోఆర్డినేటర్ వీరస్వామి ,జే.శ్రీనివాస్ ,రాజ్ గోవిందు,పి. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## పిడిఎస్‌యు ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం




**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల భూమి వేలాన్ని వ్యతిరేకిస్తూ పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ భారతదేశం గర్వించే విధంగా ఎంతోమంది మేధావులను అందించినట్టు వంటి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని అమ్మకానికి వేలం వెయ్యడం అంటే యూనివర్సిటీల పతనాన్ని కోరుకున్నట్టే అని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. యూనివర్సిటీ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా వేలం వేస్తుంటే భూములను రక్షించుకోవడానికి హెచ్ సి యు విద్యార్థులు శాంతియుతంగా పోరాటం చేస్తున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తూ పోలీస్ బలగాలతో అమ్మాయిలని కూడ చూడకుండా వారిపై లాఠీ చార్జీలు చేస్తూ ఇష్టమున్నట్టు వ్యవహరిస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ ఏడో గ్యారంటీ కింద ఇచ్చిన ప్రజాస్వామ్యం హామీ సిగ్గుపడే విధంగా ఉందని, విద్యార్థులను అక్రమ అరెస్టు చేసి వారిపై కేసు మోపుతున్నారని అన్నారు.యూనివర్సిటీ భూములను అమ్మే ఆలోచనను తక్షణమే విరమించుకొని అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేసి వారిపై మోపిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పిడిఎస్యు దశలవారీగా ఉద్యమాలను చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.పిడిఎస్‌యు జిల్లా నాయకులు రాజేష్, అనిల్, పవన్,సాయి,రాజేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వక్స్ బోర్డ్ సవరణ బిల్లు ముస్లింల ఆధ్వర్యంలో నిరసన

**ప్రజాపక్షం/గూడూరు:** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన వక్స్ బోర్డ్ సవరణ బిల్లుపై సోమవారం గూడూరు మండల ముస్లింల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రబుత్వం వచ్చి నప్పటినుండి ముస్లింలను అనగదొక్కడానికి వివిధ రకాలుగా ప్రయత్నం చేస్తుందన్నారు.భారతదేవంలో చాలా రకాల సమస్యలు ఉన్నప్పటికి వాటన్నిటిని పట్టించుకోకుండా కేవలం ముస్లింలను అనగతొక్కడానికి ప్రయత్నం చేయడం సరైనది కాదని హెచ్చరించారు.వక్స్ బోర్డు సంబందించిన అన్ని రకముతైన హక్కలు ముస్లింలకు మాత్రమే చెందుతాయని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా వక్స్ బోర్డులో ఉన్నటువంటి భూములును బిజెపి ప్రభుత్వం లాగేసుకోవడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. దాంట్లో బాగంగానే సవరణ బిల్లుతో ముస్లింలకు సంబంధించిన వారిని కాకుండా మిగతా కులాల వారిని కూడా బోర్డులో భాగస్వామ్యం చేయడానికి ప్రయత్నం చేస్తుందని ఇది సరైనది కాదన్నారు.మత పెద్దలు సలీం ఖదీర్ ఖాజీం యాకుబ్ ఖలిల్ ఇబ్రహిం హుస్సేన్ రెహమాన్ పాల్గొన్నారు.

## బిసి, ఎస్‌సి, ఎస్‌టి, జెఎసి ఆవిర్భావ సభకి తరలిన నాయకులు



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం బీసీ, ఎస్సీ, ఎస్టీల జేఏసి ఆవిర్భావ సభనీ విజయవంతం చేయడానికి హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలం నుండి డీఎస్పీ నాయకులు బయలుదేరారు . ఈ సందర్భంగా డీఎస్పీ రాష్ట్ర నాయకులు చుక్క రత్నాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 90 శాతం మంది బడుగు బలహీన వర్గాలు అయినటువంటి బీసీ, ఎస్సీ, ఎస్టీలంతా కలిసి తెలంగాణలో సామాజిక న్యాయం కోసం ఒక నూతన వేదికని అన్ని సామాజిక వర్గాలలో ఉన్న మేధావులతో ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా జనాభా కలిగిన తెలంగాణ రాష్ట్రంలో దోపిడికి గురై అగ్రకుల భూస్వామ్య వ్యవస్థ కింద రెండువేల సంవత్సరాల నుండి బానిసలుగా బ్రతుకుతూ అధికారానికి దూరంగా గెంటి వేయబడ్డారని, అలాంటి పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో 90 శాతం అత్యధికంగా ఉన్నటువంటి ఈ అణగారిన వర్గాలకు అంతిమ లక్ష్యం రాజ్యాధికారం సాధించడానికి తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జాక్ ఆవిర్భవించబోతుందన్నారు. ఈ రాష్ట్రం లో పూలే,అంబేడ్కర్,కాన్షీరాం దారిలో ప్రజలందరినీ బలంగా నిర్మించి రాజ్యాధికారం కోసం యుద్ధం చేయడానికి బానిసల భూకంపం రాబోతుందని, ఈ సభకి ముఖ్య అతిథిగా ధర్మ సమాజ్ పార్టీ అధినేత విశారదన్ మహారాజ్ హాజరు అవుతున్నారని, ఈ వేదికను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు అందరూ బలపరుచాలి యుద్ధం చేయడానికి ముందుకు రావాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా కన్వీనర్ మైదం రవి,మండల నాయకులు క్రాంతి రాజ్, తిరుపతి, రాజు,దిలీప్,ప్రవీణ్,కానీ,సూర్యం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ మరియు రాజ్యాధికార సాధన జేఏసీ ధర్మ సమాజ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బరిగెల బాబు, ట్రెజరర్ కొట్టు ఏసేపు, ధర్మ స్టూడెంట్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ పూరెల్ల విష్ణు పాల్గొన్నారు.

## సామాజిక చైతన్యంలో కవులే కీలకం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** సమాజంలో నెలకొన్న సమస్యలపై కవులు తమ కవితల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల్ని జాగృతం చేస్తూ, ప్రభుత్వాల మీద ఒత్తిడ తేవడం, సామాజికచైతన్యంలో కవుల పాత్ర ఎంత కీలకమైందని ప్రముఖ కవి పోరెడ్డి రంగయ్య అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సెయింట్ మేరీష్ పాఠశాలలో నిర్వయించిన సామాజిక కవి సమ్మేళనం కవి పొట్టబత్తిని భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రంగయ్య మాట్లాడుతూ సామాజిక కవి సమ్మేళనాలు ఉపాధ్యాయ సంఘాలు పెట్టడం అభినందనీయమన్నారు. టిఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సమస్యలను తమ కవితల ద్వారా ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రభుత్వాలను ఆలోచింపజేస్తాయన్నారు. ఈ సమ్మేళనంలో 42 మంది కవులను సన్మాణంచి సత్కరించారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా గుండె కనకయ్య, లక్ష్మ న్‌గౌడ్ వ్యవహరించగా యూనియన్ జిల్లా కార్యదర్శి మదూర వెంకటేష్, కార్యదర్శులు కృష్ణమూర్తి, శ్రీహరి, యాదవరెడ్డితో పాటు వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) జాతీయ మహాసభల ప్రతినిధిగా మోకు కనకారెడ్డి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఏఫ్రిల్ 2 నుండి 6వ తేదీ వరకు తమిళనాడులోని మదురైలో ఐదు రోజుల పాటు జరిగే సిపిఎం జాతీయ మహాసభలకు జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రతినిధిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనను అభినందించాయి. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ జాతీయ మహాసభల్లో గత మూడేళ్ల పాటు జరిగిన నిర్ణయాలు సమీక్షించుకోవడంతో పాటు భవిష్యత్తు లక్ష్యాలను నిర్ధారించుకోవడం జరుగుతుందన్నారు. మహాసభల ద్వారా మరింత లోతైన అధ్యయనం, ఉద్యమానకి అవకాశాలు ఉంటాయన్నారు.

## ఘనంగా రామాలయంలో ఉగాది కవి సమ్మేళనం



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** జాతీయ సాహిత్య పరిషత్, ములుగు జిల్లా రామప్ప సాహితీ సమితి సంయుక్తంగా నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనం అత్యంత వైభవోపేతంగా స్థానిక రామాలయం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగిందని కొండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ముఖ్య అతిథులు అధ్యక్షులుగా సముద్రాల శ్రీనివాసాచారి, సలహాదారులు దుర్గం సూరయ్య,రామప్ప సాహితీ సమితి ప్రధాన కార్యదర్శి హమీద్ హాజరయ్యారు. కొండ్లె శ్రీనివాస్ మాట్లాడుతూ, పరదేశుల ఆంగ్ల సంవత్సర వ్యామోహాన్ని విడనాడి మన ఈ కొత్త సంవత్సరం ఉగాది పండుగ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను అద్దం పట్టే విధంగా ప్రకృతిలో మార్పు, షడ్రుచుల సమ్మేళనంతో కష్టం, సుఖం, బాధ, ఆనందం, సంతోషాలు అన్ని కలగలిపిన మన భారతీయ సంస్కృతి చాలా గొప్పది అన్నారు. అదే విధంగా గౌరవ అధ్యక్షులు శ్రీనివాస చారి మాట్లాడుతూ, మనం తెలుగు వారము కొత్త సంవత్సరం నూతన సంవత్సరం ఉగాది పండుగ ఈ విశ్వా వసు నామ సంవత్సరం సందర్భంగా అందరు సుఖసంతోషాలతో అష్టయిశ్వర్యాలతో చల్లగా ఉండాలి అని ఆశీర్వదిస్తూ, పంచాంగ శ్రవణమ్ వివరించి, అందరు మన దేశ సంస్కృతి ని కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంకా ఆర్ఎస్ఎస్ భూపాలపల్లి, ములుగు జిల్లాసహ కార్యవాహ ముక్కు సుబ్బారెడ్డి, మహర్షి విద్యా సంస్థ ల కరెస్పాండంట్ పిచ్చిరెడ్డి ,ప్రముఖ కవులు బైకని రాజు, కొత్తపల్లి పోషన్న, వేములపల్లి కుమారస్వామి, ముదుంబై ప్రవీణ్, చల్లగురుగుల రాజు వర్ధన్, చుంచు రమేష్, సూరం అనిల్, లెనిన్ పోతు రాజశేఖర్, ములుగు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దాన ధర్మాలు మానవాళికి ఆదర్శం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి



ప్రజాపక్షం, తొర్రూరు : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో రంజాన్ పర్వదిన సందర్భంగా జరిగిన వేడుకలో ఝాన్సీరాజేందర్‌రెడ్డి పాల్గొని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీరాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్ని మతాలు, కులాలను సమానంగా చూస్తున్నారని అన్నారు. తెలంగాణలో మైనార్టీలతో పాటు ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని చెప్పారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, చిత్తలూరి శ్రీనివాస్‌గౌడ్, చెవిటి సధాకర్, దేవేందర్‌రెడ్డి, మంగళపల్లి రాంచంద్రయ్య, జినుగ సురేందర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, బిక్షంగౌడ్, యాకూబ్‌రెడ్డి, మేరుగు మల్లేశంగౌడ్, తూనం శ్రావణ్‌కుమార్, రమేష్‌గౌడ్, ముద్దం మహబూబ్ రెడ్డి, లింగన్నగౌడ్, బాలకృష్ణ, మహేశ్వరి, రవి, రమేశ్‌నాయక్, ముస్లిం సోదరులు అలీమ్, జలీల్, చాంద్ పాషా,అమీర్, షాబీర్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/ కమలాపూర్:** రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ ప్రణవ్ బాబు అన్నారు. వంగపల్లి, నేరెళ్ళ, శనిగరం, గోపాల్‌పూర్ గ్రామాల్లో ఉన్న రైతులు సాగునీరుకు ఇబ్బంది పడుతున్నారని ప్రణవ్ దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన ప్రణవ్ అక్కడికి స్వయంగా వెళ్ళి వాటిని పరిశీలించారు. చేతికొచ్చిన పంట నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేసిన రైతులు ఆ విషయాన్ని ప్రణవ్ దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించి సంబంధిత ఎస్ఆర్ఎస్‌పి అధికారులతో మాట్లాడి నీటి విడుదలకు కృషి చేసిన ప్రణవ్ కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయకట్టు పరిధిలో ఉన్న గ్రామాలతో పాటు చెక్ డ్యాం నింపడం వల్ల బావుల్లో సమృద్ధిగా నీరు ఉంటుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ప్రణవ్ కోరారు. మాజీ ఎంపిపి తడక రాణి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడేటి బిక్షపతి, మనీష్, శ్రీకాంత్, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని ఏప్రిల్ 8న హైదరాబాద్‌లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న పిలుపునిచ్చారు. మండలంలోని అమ్మాపురం గ్రామంలో ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నక్సలైట్లపై బూటకపు ఎన్‌కౌంటర్‌ను నిలిపివేయాలని, ఆదివాసీల సంపద అయన అడవిపై కార్పొరేట్ శక్తుల కన్ను పడి ఆదివాసీల కాళ్లకింద ఉన్న83 రకాల ఖనిజ సంపదను దోచుకోవడం కోసం వారికి అడ్డున్న ఆదివాసీలను వారి కోసం పోరాడే, ప్రశ్నించే వారిపై ఎన్‌కౌంటర్ చేస్తూ హతమారుస్తున్నారని ఆరోపించారు. వీటిని వ్యతిరేకిస్తూ ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొనికెన ఎల్లయ్య, సోమయ్య, నాగమ్మ, సోమక్క, దర్గయ్య, ఏసోబు, లక్ష్మి, నారాయణ, ఉప్పలమ్మ, మంగమ్మ, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1కు అర్హత సాధించిన తోట సోని



**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ టైలర్స్ స్ట్రీట్ ప్రాంతానికి చెందిన తోట దామోదర్ జ్యోతి ల కుమార్తె తోట సోని గ్రూప్1 అధికారిగా అర్హత సాధించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన గ్రూప్1 జనరల్ ర్యాంకుల జాబితాలో తోట సోనికి రాష్ట్ర స్థాయిలో 203వ ర్యాంకు, మల్టీ జోన్ స్థాయిలో 93వ ర్యాంకు సాధించింది. తల్లిదండ్రుల ప్రోద్బలంతో ప్రతిష్ఠాత్మకమైన ఢిల్లీలోని జెఎన్‌యూలో ఇంటర్నేషనల్ రిలేషన్స్ లో పిజి పూర్తి చేసింది. అప్పటినుండి సివిల్స్ ప్రిపరేషన్ లో ఉంటూ తెలంగాణాలో టీజీపీఎస్సీ గ్రూప్స్‌కు కూడా ప్రిపేర్ అయ్యింది. ఈ క్రమంలో గ్రూప్4లో ఉద్యోగం సాధించి ప్రస్తుతం శాయంపేట ఎంజేపి లో జూనియర్ అసిస్టెంట్ గా విధులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇటీవల ప్రకటించిన గ్రూప్2 లో కూడా జోనల్ స్థాయిలో 3వ ర్యాంకు, గ్రూప్3లో ఉద్యోగ అర్హత సాధించింది.జిల్లాలోని నడికుడ మండలం చౌటుపర్తి గ్రామానికి చెందిన టైలర్స్ స్ట్రీట్ లో చిన్న బియ్యం వ్యాపారం షాపు నిర్వహిస్తున్న తోట దామోదర్, జ్యోతి ల కూతురుగా మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చినప్పటికీ తోట సోని గ్రూప్1 అధికారిగా ఎంపికై జిల్లాలో ఉత్తమ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 203వ ర్యాంకు సాధించిన తోట సోనిని పలువురు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

## ప్రతీ ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తం

**ప్రజాపక్షం/ తొర్రూరు :** ప్రతీ ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని తొర్రూరు సీఐ గణేశ్ అన్నారు. డివిజన్ కేంద్రంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అకాడమీ డైరెక్టర్, సైబర్ యోధుడు చిర్ర సతీశ్ ఆధ్వర్యంలో సోమవారం తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సీఐ గణేశ్ సైబర్ నేరాలపై యుద్ధం, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుందాం, సైబర్ నేరాల నివారణ కోసం కృషి చేద్దాం అనే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సీఐ గణేశ్ మాట్లాడుతూ రోజు రోజుకు టెక్నాలజీ పెరుగుతున్న కొద్ది (ఆన్‌లైన్ మోసాలు) సైబర్ మోసాలు పెరిగాయని చెప్పారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇప్పుడు సైబర్ మోసాలతో ఎంతో మంది ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని వీటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే నివారించడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్లు ఉపేందర్, రాంజీనాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/టేకుమట్ల :** మండలంలోని రామకృష్ణపూర్ (టి) గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యం లారీ యాక్సిడెంట్ లో మోకిడి పూలమ్మ,మోకిడి సంధ్య మరణించగా,నిమ్మల మొండయ్య అనారోగ్యంలో మరణించారు.వెల్లంపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ఒరుగంటి సధాకర్ తల్లి ఒరుగంటి భూలోకమ్మ అనారోగ్యంలో మరణించగా సోమవారం వారి కుటుంబాలను భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ ,బొడ్డు సదానందం,బందెల నరేష్ ,ఆది రఘు,ఉద్దమారి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

హసన్ పర్తి మండలం కాంగ్రెస్ పార్టీ
ప్రెసిడెంట్ పోరెడ్డి మహేందర్ రెడ్డి

**ప్రజా పక్షం/హసన్ పర్తి :** రంజాన్ ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సమాజంలో చాలా ప్రత్యేకమైనదిగా పరిగణించబడుతుంది. జాలి, క్షమ,సహనం, పరోపకారం, త్యాగం లాంటి అన్ని సుగుణాలు పెంపొందించుకోవడానికి సహాయపడుతుంది.సందర్భంగా వారు వారి దయగునం సేవా కార్యక్రమాలను మరింత విస్తరించుకొని నైతికంగా ఆత్మాధ్యాత్మికంగా తమ వ్యక్తిత్వాలను నిర్మించుకొని దేవుని కృప కటాక్షం పొందడానికి ప్రయత్నిస్తారు సామాజిక సేవలు ప్రాధాన్య ఇవ్వడం ఈ పండుగ ప్రాధాన్య లక్ష్యం ప్రతి ఒక్కరు తమ తోటి సోదరులకు సహకరిస్తూ వారు ఈ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ జకాతుల ద్వారా అర్హులైన అవసరార్థాలకు ఆర్థిక సహాయం అందజేస్తారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంకాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పోరెడ్డి మహేందర్ రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకుమండల పరిధిలోని నాగారం గ్రామం లో ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ పండుగ సందర్భంగా మహేందర్ రెడ్డి రంజాన్ పండుగ వేడుకలోపాల్గొనిముస్లింలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్వర్ ఖాన్, సందరాజు సంతోష్, ముస్లిం సోదరులు పాల్గొనడం జరిగింది.

## శ్రమదానంతో రోడ్డును బాగు చేసుకున్న యువత



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** గ్రామాల రోడ్లను పట్టించుకునే నాథుడు లేక పోవడంతో యువకులు ముందుకు వచ్చి సొంత ఖర్చులతో రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి చెట్లను తొలగించిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో చోటు చేసుకుంది. సోమవారం గుండ్లపహాడ్ ,నాగరాజ్‌పల్లి జంట గ్రామాల రోడ్డు ప్రమాదాలకు నిలయంగా ఉండటంతో గ్రామంలోని యువత ముందుకు వచ్చి శ్రమదానంతో గుంతలు పూడ్చినారు. గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేకపోవడంతో గ్రామాలలో అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో పాటు పంచాయతి కార్యదర్శులు నిధులు లేవంటు పట్టించుకోకపోవడం లేదని యువకులు ఆరోపిస్తున్నారు . యువకులు కద్దూరి అమరేందర్ ,తోట విజయ్ , గోనేటి వెంకటేష్ ,వంశీ ,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## సన్న బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/ కమలాపూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు నేడు ప్రారంభించనున్నట్లు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తపుటం ఝాన్సీ రాణి రవీందర్ తెలిపారు. ఇట్టి రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కమలాపూర్ మండల కేంద్రంలోని రామాలయం వద్ద ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండల ప్రజలు కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ముస్లింలకు పవిత్ర పండగ రంజాన్

శాసనమండలి ప్రతిపక్ష నేత
సిరికొండ మధుసూదనా చారి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ముస్లిం కులస్తుల పవిత్రమైన అతిపెద్ద పండుగ ఈ రంజాన్ పండుగ అని శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాంబులగడ్డ లో ఉన్న ఈద్గ లో మైనారిటీ సోదరులందరికి ఉర్దూలో రంజాన్ పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మధుసూదనాచారి మాట్లాడుతూ మన గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ మైనార్టీ విద్యార్థిని విద్యార్థుల కోసం వారి చదువుల అభ్యున్నతికోసం ప్రత్యేకమైన గురుకుల పాఠశాలలు నిర్మాణం చేశారని అన్నారు. ప్రతి రంజాన్ పండుగకు దుస్తులు, ఇఫ్తార్ విందు కార్యక్రమాలు ఏర్పాటు చేసేవారని గుర్తుచేశారు. అంతే కాకుండా మైనార్టీ సంక్షేమం కోసం కోసం ప్రత్యేకమైన నిధులు కేటాయించి వారి సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. మన జిల్లా కేంద్రంలో అభివృద్ధికి నా వంతు పాత్ర పోషించి గతంలో మీ కోసం ఏ విధమైన అభివృద్ధి కార్యక్రమాలు చెప్పటానో మీరు చూశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని కాశీంపల్లెలో బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మాట్ల రాజు ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారితో కలిసి భోజనం చేసి శుభాకాంక్షలు తెలిపారు.